**ఆంధ్రప్రదేశ్ ఉన్నత న్యాయాస్థానం :అమరావతి**

**రావూరు నాగరాజు వర్సెస్ స్టేట్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్**

**ది.23.09.2021**

**గౌరవ న్యాయమూర్తి శ్రీమతి లలిత కన్నెగంటి గారు**

**I.A.Nos.3మరియు 4/2021**

**క్రిమినల్ రివిజన్ కేస్ నంబర్. 404/2021**

**జాయింట్ ఉత్తర్వులు**

**I.A. నంబర్లు 3 మరియు 4/2021**

1. ఈ పిటిషన్లు ది.28/08/2018 న, సీ.సీ.నంబర్. 178/2014 కేసులో నెగోషియబుల్ ఇన్స్ట్రుమెంట్ చట్టం, సెక్షన్ 138 క్రింద శిక్షను విధిస్తూ రెంవ అధనపు మున్సిఫ్ మెజిస్ట్రేట్ నెల్లూరు, నెల్లూరు జిల్లా కోర్టు వారిచ్చిన తీర్పును సమర్ధిస్తూ, ది. 09/06/2021 న క్రిమినల్అప్పీల్ నంబర్.268/2018 లో షెడ్యూల్డ్ కులాల, షెడ్యూల్డ్ తెగల ప్రత్యేక కోర్టు మరియు ఐదవ అడిషనల్ జిల్లా జడ్జి కోర్టు నెల్లూరు జిల్లా,కోర్టు వారు ఇచ్చిన తీర్పును రద్దు చేస్తూ ఈ వాజ్యంలోని ఇరు పార్టీలను రాజీ కుదుర్చుకోవడానికి అనుమతించాల్సిందిగా మరియు అప్పీలు దారుడికి విధించిన శిక్షను రద్దు చేయాల్సిందిగా ఈ పిటీషన్లు దాఖలు చేయబడ్డాయి.

2. ఈ కేసు పూర్వపరాలప్రకారం అప్పీలుదారుడు/ముద్దాయి రెండవ రెస్పాండెంట్ దగ్గర నుండి ది.16/07/2012 న రూ.6,00,000/- లు (అక్షరాల ఆరు లక్షల రూపాయలు) అప్పుగా తీసుకుని, ఈ డబ్బులు సంవత్సరానికి 24 శాతం వడ్డీ చొప్పున తిరిగి చెల్లిస్తానని ప్రామిసరీ నోటును రాసి ఇచ్చారు. కానీ రెండవ రెస్పాండెంట్ ఎన్నిసార్లు డబ్బులు తిరిగి ఇవ్వమని అడిగిన కూడా, అప్పీలు దారుడు/ముద్దాయి ఆ డబ్బును తిరిగి చెల్లించలేదు.

చివరిగా అప్పీలుదారుడు/ముద్దాయి తిరిగి చెల్లించాల్సిన మొత్తం డబ్బులలో కొంత మొత్తానికి రూ.6,00,000/-లు 593272 నెంబర్ 30/09/2013 తేది గల చెక్కు రెండవ రెస్పాండెంట్ కు ఇచ్చాడు. కానీ ఆ చెక్కుని బ్యాంక్ లో డిపాజిట్ చేయగా బ్యాంక్ వారు ఆ చెక్ చెల్లదని నిర్ధారిస్తూ తిరిగి ఇచ్చారు. ఈ విషయాన్ని తెలియపరుస్తూ రెండవ రెస్పాండెంట్ ముద్దాయికి లీగల్ నోటీసు ఇచ్చినప్పటికి, అతను తిరిగి చెల్లించాల్సిన డబ్బు మొత్తాన్ని చెల్లించకపోవటం వలన రెండవ రెస్పాండెంట్ సీ.సీ.నంబర్.178/2014 ఫైల్ చేయగా, అప్పీల్ దారుడు/ముద్దాయిని నెగోషియబుల్ ఇనుస్ట్రుమెంట్ చట్టంలోని సెక్షన్ 138 r/wసెక్షన్ 142 క్రింద నేరాన్ని నిర్ధారిస్తూ రెండవ అధనపు మున్సిఫ్ మెజిస్ట్రేట్ నెల్లూరు జిల్లా కోర్టు వారు విధించారు. ఈ తీర్పులో భాదపడిన అప్పీలుదారుడు/ముద్దాయిషెడ్యూల్డ్ కులాల, షెడ్యూల్డ్ తెగల ప్రత్యేక కోర్టు మరియు ఐదవ అడిషనల్ జిల్లా జడ్జి కోర్టు నెల్లూరు జిల్లాలో పీటీషనరు/ముద్దాయి క్రిమినల్ అప్పీల్ నంబర్.268/2018 ని దాఖలు చేశాడు. అప్పీలు కోర్టు వారు కూడా ట్రయల్ కోర్టు వారిచ్చిన తీర్పును నిర్ధారిస్తూ ఈ పీటీషన్ ను కొట్టి వేశారు. రివిజన్ పిటిషనర్/ముద్దాయి జిల్లా కోర్టు వారిచ్చిన తీర్పును రద్దు చేయాల్సిందిగా ప్రస్తుత రివిజన్ పిటిషన్ ను దాఖలు చేశాడు.

3. రివిజన్ పీటీషనరు న్యాయవాది శ్రీ. వి. శివప్రసాద్ రెడ్డి, రెండవ రెస్పాండెంట్ యొక్క న్యాయవాది శ్రీ గుమ్మడి స్టాలిన్ బాబు మరియు 1వ రెస్పాండెంట్ /స్టేట్ న్యాయవాది శ్రీ. కె. ఆనంద్ కుమార్/అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ వాదనలు విన్నాము.

4. ఇరుపార్టీల వారు, వారి స్నేహితులు మరియు పెద్దలు ఇచ్చిన సలహా ప్రకారం రాజీ కుదుర్చుకున్నారని, దాని ప్రకారం వారు నిబంధనలు ఏర్పర్చుకున్నారని, దాని ప్రకారం పిటిషనర్ రూ.3,00,000/-లు రెండవ రెస్పాండెంట్ కి ఇవ్వడానికి ఒప్పుకున్నాడని, దానికి రెండవ రెస్పాండెంట్ కూడ ఒప్పుకుంటూ జాయింట్ మేమో కోర్టులో దాఖలు పరిచారు. పిటిషనర్ ఇవ్వవలిసిన దానిలో కొంత మొత్తంగా రూ.1,80,000/-ల ని, 28/08/2018 నాడు చెల్లించినట్లుగా రసీదుని ఈ మేమోతో పాటు దాఖలు చేశారు. పిటిషనర్/ముద్దాయి క్రిమినల్ ఎం.పీ. నంబర్.771/2018 లో షెడ్యూల్డ్ కులాల, షెడ్యూల్డ్ తెగల ప్రత్యేక కోర్టు మరియు ఐదవ

అడిషనల్ జిల్లా జడ్జి కోర్టు నెల్లూరు జిల్లాలోడిపాజిట్ చేసిన రూ.1,20,000/-లు రెండవ రెస్పాండెంట్ ఇవ్వవలిసిన మిగతా డబ్బు క్రింద తీసుకోవడానికి పిటిషనర్/ముద్దాయి తనకు అభ్యంతరము లేదని కోర్టు వారి ముందు తెలియపరిచాడు.

5. పిటీషనర్/ముద్దాయి, రెండవ ప్రతివాది ప్రతివాది ప్రత్యక్ష ప్రసారం ద్వారా వారి లాయర్లచే గుర్తించబడ్డారు. వారి మధ్య కుదిరిన రాజీ కారణంగా క్రిమినల్ ప్రొసీడింగ్స్ కొనసాగించాల్సిన అవసరం లేదని మరియు నేరాన్ని రాజీ చేసుకోవటం ద్వారా రివిజన్ పిటిషన్ ను అనుమతిచవల్సిందిగా కోర్టు వారిని కోరారు.

6. కాబట్టి కేసు యొక్క వాస్తవాలను మరియు పార్టీలు దాఖలు చేసిన జాయింట్ మేమో ను పరిగణనలోకి తీసుకుని రూ.3,00,000/- కు ఈ విషయాన్ని రాజీ చేసుకున్నారని, దానిలో భాగంగా రెండవ ప్రతివాది రూ. 1,80,000/-లు ని డబ్బు రూపములో పిటిషనర్ దగ్గర తీసుకున్నాడని మరియు పిటిషనర్ కోర్టులో జమ చేసిన రూ.1,20,000/- ని పూర్తి మరియు చివరి పరిష్కార మొత్తంగా విత్డ్రా చేసుకోవడానికి నేరాన్ని సమ్మిళితం చేయడానికి మంజూరీ చేయబడింది మరియు రాజీ నమోదు చేయబడింది. దీని ప్రకారం ఈ పిటీషన్లను ఆర్డర్ చేయడమైనది.

**<u>క్రిమినల్ రివిజన్ కేస్ నంబర్. 404/2021</u>**

7. ఐ. ఎ. నంబర్. 3 మరియు 4 లో జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం క్రిమినల్ రివిజన్ పిటిషన్, పిటిషనర్/ముద్దాయికి 28/08/2018 నాడు సీ.సీ. నంబర్. 178/2014 లో రెండవ అదనపు మెజిస్ట్రేట్ నెల్లూరు జిల్లా వారిచ్చిన ఉత్తర్వులను ప్రక్కన పెడుతూ సెక్షన్.138 N.I. Actనేరం నుండి నిర్ధోషిగా తేల్చి ఈ పిటిషన్ ను అనుమతించడమైనది. ఈ క్రమంలో వేరే ఏ ఇతర పిటిషన్లు పెండింగ్ లో వుంటే అవి కూడా ముగించబడ్డాయి.